క్లుప్తంగా

2,356 మంది ఓటు హక్కు వినియోగం



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్వో లావణ్యవేణి

దెందులూరు: దెందులూరు నియోజకవర్గంలో మూడు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా 2,356 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జేసీ, దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బీ లావణ్యవేణి అన్నారు. దెందులూరు ఆర్వో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఏలూరు సీఆర్ఆర్ మహిళా కళాశాల పీజీ బ్లాక్‌లో బుధవారం 150 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. 9వ తేదీన దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్

ఉంగుటూరు: పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ బుధవారం ప్రశాంతంగా కొనసాగింది. బుధవారం ఒకరోజు 91మంది ఓటు వేశారు. ఇప్పటివరకు 1,553మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వేయగా మరో 107 మంది విద్యుత్ శాఖ, ఆర్టీసీ, తదితర అత్యవసర డిపార్టుమెంట్లకు చెందిన ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఆర్వో ఖాజావలి పర్యవేక్షించారు.

నేడు ఎమ్మెల్యే కొఠారు ప్రచారం

పెదవేగి : ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఆధ్వర్యంలో గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు అన్నారు. పెదవేగి మండలంలో ఉదయం 7 గంటల నుంచి వీరంపాలెం, జగన్నాథపురం, జానంపేట, మధ్యాహ్నం 3 గంటల నుంచి వేగివాడ, చక్రాయగూడెం, ముందూరు, కొప్పులవారిగూడెం గ్రామాల్లో రాత్రి 10 గంటల వరకు నిర్వహించే ప్రచారంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని జానంపేట బాబు కోరారు.

నేటి నుంచి శ్రీవారి వైశాఖ బ్రహ్మోత్సవాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 9 నుంచి శ్రీవారి పంచ త్రింశతి (35)వ వార్షిక వైశాఖ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసిరావు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం ఉత్సవాలు ప్రారంభమౌతాయని, స్వామి వారిని అశ్వవాహనంపై పెండ్లి కుమారుడిని చేస్తారని, 10వ తేదీన ప్రధాన కుంభ స్థాపన, గరుడ ధ్వజారోహణ, సాయంత్రం శ్రీవారికి సింహవాహన సేవ నిర్వహిస్తారని పేర్కొన్నారు. 11న ఉదయం సంతాన గోపాలేష్టి, సాయంత్రం శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవం, 12న ఉదయం తిరుమంజన సేవ, శ్రీ సుదర్శన నారసింహేష్టి, సాయంత్రం గరుడ వాహన సేవ, 13న ఉదయం శ్రీ హయగ్రీవేష్టి, సాయంత్రం గజవాహన సేవ, 14న మహాపూర్ణాహుతి, సాయంత్రం చిన్న గరుడ వాహన సేవ, ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం, శయనోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించండి

ఏలూరు (టూటౌన్): వసతి గృహంలోని బాలురు క్రమశిక్షణతో ఉన్నతమైన విద్యను అభ్యసించాలని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక శనివారపుపేటలోని ప్రభుత్వ వసతి గృహాన్ని బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలన్నారు. వసతి గృహంలో సౌకర్యాలపై బాలురను అడిగి తెలుసుకున్నారు. గత విద్యాసంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అవసరమైన వారికి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆళ్ల నానికి శెట్టిబలిజల సంఘం మద్దతు



ఎమ్మెల్యే నానిని కలిసిన శెట్టిబలిజ సంక్షేమ సంఘం నేతలు

ఏలూరు టౌన్: ఏలూరు శ్రీరామ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల నానిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నానికి వారి మద్దతు ప్రకటించారు. పేదలకు మంచి చేసే నాయకుడినే ప్రజలకు సూచించారు. వీరిలో ఏలూరు శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు పితాని గంగాధరరావు, ప్రధాన కార్యదర్శి ఇల్లా వరప్రసాద్, గౌరవాధ్యక్షుడు వి.విజయ నర్సింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వసాది శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కట్టా జయప్రకాష్‌నారాయణ తదితరులు ఉన్నారు.

ఇంటింటికీ వైద్య సేవలు.. పేదలకు వరం

- వైఎస్సార్ కంటి వెలుగులో వైద్య పరీక్షలు
- ఉచితంగా కళ్లజోడు అందజేత
- అవసరమైన వారికి శస్త్రచికిత్స
- ప్రభుత్వ వైద్యశాలల్లో ఆధునిక వైద్య పరికరాలు



వైద్య పరీక్షలు చేస్తున్న ఆప్తమాలిక్ ఆఫీసర్ మల్లికార్జున రాజు

దెందులూరు: సమసమాజ నిర్మాణం కాంక్షిస్తూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, పేదరిక నిర్మూలనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేశారు. సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందించాలనే దృక్పథంతో ఆయన సచివాలయం, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. దీంతో పథకాలన్నీ పేదలకు చేరువ అయ్యాయి. పేదరికం వైద్య సేవలు పొందడానికి అడ్డుకారాదని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వం వైద్యశాలల్లో ఉచితంగా వైద్య చికిత్స సేవలు పొందేందుకు డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకం గ్రామాల్లో బాధితులకు వరంగా మారింది. వయస్సుతో సంబంధం లేకుండా కంటికి సంబంధించి అన్ని సమస్యలు ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా పరీక్షలు, వైద్య సేవలు అందిస్తున్నారు. కొన్నింటికే పరిమితం కాకుండా ఆధునిక పరికరాలను వైద్యశాలల్లో ఏర్పాటు చేశారు. దీంతో బాధితులు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వ వైద్యశాలల్లో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. కంటి చూపునకు సంబంధించి సమస్యలు, కంటి శుక్లాలు, కంటిలో నరాలు పాక్షికంగా, అధికంగా దెబ్బతినడం, తలపోటు, ఇతర కంటి, నరాలకు సంబంధించి వైద్య పరీక్షలు డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు పథకంలో ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలం	లబ్ధిదారులు
దెందులూరు	3,301
పెదవేగి	7,049
పెదపాడు	2,197
ఏలూరు రూరల్	5,885

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు



ప్రభుత్వ వైద్యశాలలు నేడు పూర్తిగా మారాయి. గత ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యాధునిక వైద్య సేవలు అందుతున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే పరిస్థితి ఇప్పుడు లేదు. మంచి పరీక్షలు చేసే పరికరాలు ప్రభుత్వ వైద్యశాలల్లో ఏర్పాటయ్యాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందిస్తున్న నాణ్యమైన సేవలు చూసి చాలా సంతోషంగా ఉంది.

– ఎం. మాలతీదేవి, దెందులూరు

కంటి పరీక్షలు చేయించారు



నేను ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకున్నాను. పరీక్షల అనంతరం నెలరోజుల తర్వాత ఆస్పత్రి నుంచి ఫోన్ చేశారు. సిబ్బంది ఇంటికి వచ్చి నాకు కళ్లజోడు అందజేశారు. గతంలో ఎప్పుడైనా ఇంటికి వచ్చి కళ్లజోడు, బాక్సులు ఇవ్వడం చూడలేదు. ప్రస్తుతం ప్రభుత్వ సేవలు ఇంటింటికీ అందుతున్నాయి. ఈ విధానం పేదలకు, ఇంటి నుంచి బయటకు వెళ్లలేని వారికి ఎంతో ఉపయోగం.

– ప్రియదర్శిని, న్యాయంపల్లి, పెదవేగి మండలం

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ



కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న ఏఈ పి.రామస్వామి, సిబ్బంది

భీమడోలు: ఈదురుగాలులతో ధ్వంసమైన విద్యుత్ స్తంభాలను బుధవారం తొలగించి నూతన స్తంభాలను విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసి బుధవారం గ్రామాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. మంగళవారం భారీ ఈదురు గాలులకు పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి. గుండుగొలనులో ఓ ఇంటిపై పడిన విద్యుత్ స్తంభాన్ని తొలగించి అక్కడ కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేసారు. గుండుగొలను, ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం, పూళ్ల గ్రామాల్లో 17 విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో వాటి స్థానంలో వాటిని ఏర్పాటు చేసి విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అన్ని గ్రామాల్లో విద్యుత్ సరఫరా చేసామని ఏఈ పి.రామస్వామి తెలిపారు. భీమడోలు సబ్‌ డివిజన్ పరిధిలో ఎం.నాగులపల్లి, మారంపల్లి, మహాదేవపురం, గుండుగొలను, ఆగడాలలంక గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని ఏడీఏ కె.గోపాలకృష్ణ తెలిపారు. తెగపడిన విద్యుత్ వైర్లను బిగించడం, కొత్త వైర్లు వేయడం తదితర సమస్యలను పరిష్కరించామని ఏడీఏ తెలిపారు. మంచినీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.

జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాలి



జీవ వైవిధ్యంపై అవగాహన కలిగిస్తున్న స్వప్న

ఏలూరు (ఆర్ఆర్‌పేట): భూతలంపై అంతరించిపోతున్న జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సిటీ నేచర్ ఛాలెంజ్ ఆర్గనైజర్ సీహెచ్ స్వప్న పిలుపునిచ్చారు. నగరంలోని సీఆర్ఆర్ మహిళా కళాశాల తరపున స్వప్న 9వ వార్షిక సిటీ నేచర్ ఛాలెంజ్ కార్యక్రమానికి ఆర్గనైజర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. సీఆర్ఆర్ మహిళా కళాశాల, సీఆర్ఆర్ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థుల్లో అవగాహన కల్పించామన్నారు. తమ చుట్టుపక్కల పరిసరాల ఫొటోలు తీసి ఇనాచ్యురలిస్ట్ యాప్ ద్వారా అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. ఈ యాప్‌లో ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో 10,968 ఫొటోలు అప్‌లోడ్ కాగా, వీటిలో 8,828 ఫొటోలు ఒక్క ఏలూరు జిల్లా నుంచే అప్‌లోడ్ కావడం ఇక్కడి విద్యార్థుల్లో వచ్చిన చైతన్యానికి నిదర్శనమన్నారు. సిటీ నేచర్ ఛాలెంజ్–2024లో రాష్ట్ర స్థాయిలో ఏలూరు జిల్లాకు 4వ ర్యాంకు, జాతీయ స్థాయిలో రాష్ట్రానికి 6వ ర్యాంకు, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి 72వ ర్యాంకు లభించిందని తెలిపారు.

సంక్షేమాభివృద్ధి పాలనను ఆశీర్వదించండి

- ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు తీసుకొచ్చాం
- అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారంలో జననీరాజనాలు



పెదవేగి: ములక్కాయపాడు మసీదులో భారీ గజమాలతో అబ్బయ్యచౌదరిని సత్కరిస్తున్న ముస్లింలు, నాయకులు



పెదపాడు: వీరమ్మకుంటలో ఓటర్లకు బ్యాలెట్ నమూనాను వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదవేగి : వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని మంచిని చూసి ఓటు ద్వారా ఆశీర్వదించాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రజలను కోరారు. బుధవారం పెదవేగి మండలం వంగూరు– లక్ష్మీపురం, కవ్వగుంట, గార్లమడుగు, సూర్యారావుపేట గ్రామాల్లో దెందులూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ప్రచారానికి విచ్చేసి అబ్బయ్య చౌదరికి ప్రజలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత చనుమోలు అశోక్‌గౌడ్, ఎంపీపీ తాతా రమ్య, దెందులూరు జడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, సర్పంచ్‌లు, చీలి రూతు, మద్దాల వాణి, జిజ్జువరపు నాగరాజు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గృహ సారథులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

మహిళల ఆర్థిక స్వావలంబనకు జగన్ కృషి

పెదపాడు: మహిళల ఆర్థిక స్వావలంబనకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేశారని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని వీరమ్మకుంటలో ఓటర్లకు బ్యాలెట్ నమూనాను చూపించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, గ్రామ సర్పంచ్ మరడాన చంటిబాబు, మాజీ సర్పంచ్ దాసరి కనక సింహాచలం, స్థానిక నాయకులు గుణుపూరు మహేష్ పాల్గొన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు మండలంలోని కడిమికుంటలో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ చేపేని రంగారావు, స్థానిక నాయకులు పెంకి శ్రీనివాసరావు, సొంగల మహేశ్వరరావు పాల్గొన్నారు.



పెదపాడు: అప్పనవీడులో ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్



దెందులూరు: రామారావుగూడెంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ఫ్లకార్డులను ప్రదర్శిస్తున్న యువత

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు మేలు

వైఎస్సార్‌సీపీతోనే పేద ప్రజలకు మేలు జరిగిందని దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో ఆయన అబ్బయ్యచౌదరిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, పెదపాడు వైఎస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ బుద్దే రామసీత, మాజీ జెడ్పీటీసీ కూరపాటి మార్తమ్మ పాల్గొన్నారు.

ఆర్‌బీకేల ద్వారా రైతుకు భరోసా

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలతో రైతులకు భరోసా కల్పించారని గ్రామ సచివాయాల మండల కన్వీనర్ అక్కినేని గోపీ చంద్రదుర్గాప్రసాద్ తెలిపారు. పెదపాడు మండలంలోని తోటగూడెంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ఏనుగ అబ్రహం, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, మాజీ సర్పంచ్ గరికపాటి పాండురంగరావు, సురేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు మద్దతు ఇవ్వండి

ఏలూరు రూరల్ : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసి సంక్షేమ పథకాలకు మద్దతు తెలపాలని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ఓటర్లను కోరారు. బుధవారం ఆమె ఏలూరు రూరల్ మండలం జాలిపూడిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్యచౌదరిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాస రాజు, నాయకులు ఘంటా ప్రసాద్, పీవీ రావు, తేరా ఆనంద్, బాపనయ్య, సర్పంచ్ వీధి నవ్య, మధ్యాహ్నపు వాసు, కోడిచుక్కల నాగశేషు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మర ప్రచారం

దెందులూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలు బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిని కొఠారు అబ్బయ్యచౌదరిని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. అలుగులగూడెంలో ప్రచారంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, సొసైటీ చైర్మన్ కొలుసుగణపతిరావు, జిల్లా కార్యదర్శులు చల్లా మేరి రాజు, కట్టా ఏసుబాబు పాల్గొన్నారు. రామారావుగూడెం, చల్లచింతలపూడి, తిమ్మన్నగూడెం, పెరుగ్గూడెంలో పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. కొవ్వలి, గాలాయగూడెం, సీతంపేట, ముప్పవరం, సోమవరప్పాడు, పోతునూరు, దోసపాడులో ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు ప్రచారం చేశారు. దోసపాడు, గోపన్నపాలెం, మసీదుపాడు, వేగరవరం, సత్యనారాయణపురంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బ్యాలెట్ పత్రాలపై అవగాహన కల్పించి, ఫ్యాన్‌గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు.

సీఎం జగన్‌ను ఆశీర్వదిద్దాం



35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్ సతీమణి

ఏలూరు టౌన్: పేదల పక్షపాతిగా పేరుతెచ్చుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ప్రజలంతా ఆశీర్వదించాలని ఏలూరు కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎంఆర్ పెదబాబు కోరారు. ఏలూరు 50వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రజలు ఓటు ఏవిధంగా వేయాలో అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏలూరు నగర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని పెదబాబు కోరారు. ప్రచారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, పార్టీ నాయకులు ఉన్నారు.

- 35వ డివిజన్‌లో గూనాపువారి వీధి, ఈదుపల్లి వారివీధి, ఉడవల వారిసెంటర్, విమలాదేవి స్కూల్ ప్రాంతాల్లో నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాసరావు సతీమణి గుడిదేశి లక్ష్మీశారద ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే నానిని గెలిపించి, మరోసారి ఏలూరు నగర అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గమిడి శారద, సామంతుల సింహాచలం, మీసాల రవణమ్మ, వీర్ణాల దుర్గ, బోరా సూర్యకాంతం, కోరాడ ధనలక్ష్మి, సింగారపు పద్మ తదితరులు ఉన్నారు.
- 46వ డివిజన్‌లో ఏలూరు నగర ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షుడు రియాజ్ ఆలీఖాన్, పార్టీ నాయకురాలు మున్నా ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న చేసిన సంక్షేమ పథకాలు మర్చిపోవద్దని, డబ్బులు కోసం భవిష్యత్‌ను వదులుకోవద్దని కోరారు. సీఎం జగనన్న మరోసారి అధికారంలోకి వస్తే పేద వర్గాలన్నీ సంతోషంగా ఉంటాయని వివరించారు.

సంక్షేమ రథసారథి జగనన్నను ఆశీర్వదించాలి

- టీడీపీ, జనసేనకు గుణపాఠం ఖాయం
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల విస్తృత ప్రచారం



గోకవరంలో వాసుబాబుకు ఘన స్వాగతం పలుకుతున్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు

భీమడోలు: ఎన్నికల సమీపిస్తున్న వేళ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఉంగుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌ను గెలిపించాలని కోరుతూ బుధవారం గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేసారు. కోరుకల్లు, గుండుగొలను, ఆగడాలలంకలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నలా మంచి చేసిన సీఎం లేరని, సంక్షేమ రథసారథి జగనన్నను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరుతూ గడప గడపకూ వెళ్లి ఎన్నికల కరపత్రాలను అందించారు. కోరుకల్లు, ఆగడాలలంకలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవాని, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమ, సర్పంచులు పాము సునీత, దాయం సుజాత ప్రచారం చేసారు. గుండుగొలను ఎస్సీ కాలనీలో ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేసారు. రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుత రామారావు, వార్డు సభ్యుడు గొటికల మురళి, సర్పంచులు దాట్ల సరస్వతి, భలే రాంబాబు, ఎంపీటీసీ అంబటి దేవి, సొసైటీ అధ్యక్షుడు నంద్యాల సుబ్బరాజు, నాయకులు వేముల రామరాజు, జీవీ రాజు, ప్రత్తివాడ ప్రసన్న, జహీర్, నల్ల శ్రీను, నల్ల శంకర్ పాల్గొన్నారు.

అధికారం కోసమే కల్లబొల్లి హామీలు

గణపవరం: ఎన్ని అబద్ధాలాడైనా అధికారంలోకి రావాలని చూస్తున్న తెదేపా, జనసేనకు ప్రజలకు కల్లబొల్లి హామీలు ఇస్తున్నాయని వైఎస్సార్‌సీపీ గణపవరం మండల బాధ్యుడు పుప్పాల చినబాబు అన్నారు. బుధవారం గణపవరం మండలం పిప్పరలో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గణపవరం ఎంపీపీ అర్ధవరం రాము, మండల కన్వీనర్ దండు రాము, సర్పంచ్ కాకరబేబీ, వైస్ ఎంపీపీ నీతిపూడి వీరమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరవల్లి దానమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రసాదరాజు, పార్టీ నాయకులు ఐఎస్ రాజు, ముత్యాల రాంబాబు పాల్గొన్నారు.



గణపవరం: పిప్పరలో ఎన్నికల ప్రచారం



భీమడోలు: ఆగడాలలంకలో ప్రచారం



నిడమర్రు: బువ్వనపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆదివల్లి రమణి



ఉంగుటూరు: ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు

ఎమ్మెల్యే వాసుబాబు కుటుంబ సభ్యుల విస్తృత ప్రచారం

నిడమర్రు: ఉంగుటూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల వాసుబాబును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆదివల్ల రమణి ప్రజలను కోరారు. బుధవారం బువ్వనపల్లిలో వాసుబాబు కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నవరత్న పథకాల మేనిఫెస్టో కరపత్రాలతో పంపిణీ చేసి వివరించారు. వాసుబాబును ఎమ్మెల్యేగా, సునీల్ కుమార్‌ను ఎంపీగా గెలిపించేందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే సోదరి రాగాల రూప, ఎమ్మెల్యే మరదలు ప్రవీణ, మాణిక్యాంబ, కుమార్తెలు సిద్ధ, ప్రజ్ఞలు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, స్టేట్ యూత్ సెక్రటరీ సంకు నాగేషు, సర్పంచ్ కిలారి సత్యవతిరవిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను తదితరులున్నారు.

ఉంగుటూరు, నాచుగుంటలో ఎన్నికల ప్రచారం

ఉంగుటూరు: ఉంగుటూరు, నాచుగుంట పంచాయతీల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం చేస్తూ వాసుబాబుకు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు తోడల్లుడు సతీష్, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, ఎంపీటీసీ పి. బాలకృష్ణ, ఎస్.రాంబాబు, వీవర్సు జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నాచుగుంటలో నాయకులు ఏలేటి సురేష్, కేశగాని సుబ్బారావు ఇంటింటికీ తిరిగి ఎన్నిలక ప్రచారం చేశారు.